

జూలపల్లి: వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్




కాల్వశ్రీరాంపూర్ :కరపత్రాలు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



పెద్దపల్లి : ప్రచారం చేస్తున్న నాయకులు

# ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా

- పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో పలువురి చేరిక
- గ్రామాల్లో విస్తృత ప్రచారం



ఓదెల : బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకుకులకు కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

ఓదెల, నవంబర్ 15: పెద్దపల్లి ఎమ్మెల్యేగా మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. మందల శ్రీనివాస్, ఎండీ అజీజ్, తాళ్ల చరణ్, పెనాల నాగరాజు, కోటగిరి మహేష్, రాంనేని రాకేష్, బుద్దె చందు, దాసరి మహేశ్, రాంనేని క్రాంతి, గట్టు చరణ్, మంద సందీప్, గాండ్ల శరత్, కానిగంటి వెంకటేష్, కొక్కు శ్రీకాంత్, కొమ్ము కుమార్, గొర్ల నాగరాజు, క్యాతం వెంకటేష్, గాడిచర్ల రాజేందర్, కానిగంటి హరీష్, చింతం నాగరాజు బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఉన్నారు. జడ్పీటీసీ గంట రాములు, ఆకుల మహేందర్, ఉపసర్పంచ్ తీర్థాల కుమారస్వామి, బుద్దె కుమార్, కనికిరెడ్డి సతీశ్, పోలోజు రమేష్, చింతం మొగిలి పాల్గొన్నారు.

**జోరుగా ప్రచారం..**

పెద్దపల్లి, నవంబర్15: పెద్దపల్లిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి తరపు పార్టీ నాయకులు జోరుగా ప్రచారం చేశారు. 26వ వార్డు కమాన్ రోడ్ దుకాణాల్లో ప్రచారం చేశారు. నాయకులు కుక్క విక్రమ్, పేర్క ప్రేమ్. పేర్క శివ విజ్ఞాన్, కుక్క శ్రీనాథ్, కుక్క ప్రణయ్, కుక్క అభినవ్, కుక్క సుమంత్ పాల్గొన్నారు.

**గ్రామాల్లో ప్రచారం..**

పెద్దపల్లి కమాన్, నవంబర్ 15 : పెద్దపల్లి మండలం మూలసాలలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సతీమణి దాసరి పుష్పలత ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటా తిరుగుతూ మహిళలకు బొట్టు పెడుతూ కారు గుర్తుకు ఓటు వేసి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. రాఘువాపూర్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మర్కు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ప్రచారంలో సీనియర్ నాయకుడు సీ సత్యనారాయణెడ్డి, ఎంపీటీసీ మందల సరోజన-రాంరెడ్డి, కొయ్యడ శ్రీనివాస్, పులిపాక రజిత, ఊశన్న స్రవంతి, విజయ, లక్ష్మణ్, మల్లయ్య, భూషణ నర్సయ్య, రాజు, భూషణ మల్లయ్య, సారంపల్లి రమేశ్, అంతగిరి కొమురయ్య, వొడ్నాల శంకర్, అర్కుటి రామస్వామి, తాటిచెట్టి సదయ్య, కోనేటి సదయ్య, చింతపండు శ్రీఇవాస్, కొడపత్రి శ్రీనివాస్, కుమ్మరి భిక్షపతి, బొడ్డుపల్లి కుకయ్య,రాజయ్య, గుండా లక్ష్మయ్య పాల్గొన్నారు.

**జూలపల్లి మండలంలో..**

జూలపల్లి, నవంబర్ 15 : మండలంలోని తేలుకుంటలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ ఎన్నికల ప్రచారం చేశారు. పార్టీ మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతూ కారు గుర్తుకు ఓటెయ్యాలని విజప్తి చేశారు. అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న మనోహర్‌రెడ్డిని మూడోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి జరుగుతుంద న్నారు. పెద్దాపూర్‌లో బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. ఇక్కడ నాయకులు కంది చొక్కారెడ్డి, సొల్లు శ్యామ్, చొప్పరి నర్సింగం, చిగురు రవీందర్‌రెడ్డి, చొప్పరి శేఖర్, పూరెల్ల గంగయ్య, తొగరు శ్రీనివాస్, కొండపెల్లి కృష్ణమూర్తి, కల్లెపెల్లి అంజయ్య, మద్దెల నరేశ్, కంకణాల వెంకటేశ్ పాల్గొన్నారు.



పెద్దపల్లి కమాన్: మూలసాలలో ప్రచారం చేస్తున్న దాసరి పుష్పలత

**ఇంటింటికీ బీఆర్ఎస్ నాయకులు**

కాల్వశ్రీరాంపూర్, నవంబర్15: పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ గంగారం, ఊశన్నపల్లె, మడిపల్లి కాలనీలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్ర మంలో సర్పంచులు కొనుకటి మల్లారెడ్డి, ఆడెపు శ్రీదేవి రాజు, తీగల స్వప్న నాగరాజు, ఎంపీటీసీ కదురు మానస సతీశ్, బీఆర్ఎస్ నాయకులు, ముస్కు తిరుపతి, ఆవుల తిరుపతి, హుస్సేన్, అనుముల చంద్రయ్య, ముస్కు మల్లా రెడ్డి, కొండాల్‌రెడ్డి, ఆవుల కొమురయ్య, పెండ్లి రాజిరెడ్డి, కూస రాజు, ముస్కు సంపత్, ఈద జనసేన జిల్లా అధ్యక్షు డు కూస సతీశ్, మహిళలు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు

పెద్దపల్లి, నవంబర్ 15: ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ సూచించారు. ధాన్యం కొనుగోళ్లపై సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్ సంబంధిత అధికారులతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. 17శాతం లోపు తేమ, నాణ్యతా ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్ధతు ధరపై కొనుగోలు చేయాలన్నారు. సమావేశంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్‌కుమార్, మిల్లర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**గడువులోగా సీఎంఆర్ పూర్తి చేయాలి..**

ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్ అన్నారు. బుధ వారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్ సీఎంఆర్ రైస్ డెలివరీపై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షించారు. రైస్ మిల్లర్లు సీఎంఆర్ డెలివరీ గడువులోగా పూర్తి చేయాలన్నారు. రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి, రైస్ ఉత్పత్తిలో వేగం పెంచి లక్ష్యం మేరకు సీఎంఆర్ రైస్ డెలివరీ చేయాలనీ, నిర్దేశిత సమయంలో లక్ష్యాలు చేరుకోని రైస్ మిల్లులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వాన కాలం పంటకు సంబంధించిన పెండింగ్ ఉన్న సీఎంఆర్ డెలివరీ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వానకాలం 2023-24 ధాన్యం కొనుగోలు సమయం లో రైస్ మిల్లర్లు ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం దించుకోవాలని, నాణ్యత పేరుతో ఎటువంటి కోతలు విధించవద్దని సూచించారు.

## తనిఖీల్లో రూ. 1.51 కోట్లు జప్తు

- కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, నవంబర్ 15: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో చేపట్టిన తనిఖీల్లో ఇప్పటి వరకు రూ. 1.51, 16, 860 జప్తు చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో రూ. 1.09,16,860 విడుదల చేసినట్లు పేర్కొన్నారు. సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ రూ. 1. 09,16 860ల నగదు విడుదల చేసినట్లు వివరించారు. సరైన ఆధారాలు సమర్పించనందున రూ.42 లక్షల నగదును విడుదల చేయలేదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘునలపై ఇప్పటి వరకు 11కేసులు నమోదు చేసి ఎఫ్ఐఆర్ దాఖలు చేశామని వివరించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు స్పందిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు సి-విజల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 137 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటి వరకు 1339 ఫిర్యాదులు వచ్చాయని వెల్లడించారు. వాటిని పరిష్కరించామని కలెక్టర్ తెలిపారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన

కాల్వశ్రీరాంపూర్, నవంబర్15: మండలంలోని జాఫర్‌ఖాన్‌పేట, ఇద్లాపూర్, పెద్దరాత్‌పల్లి గ్రామాల్లో గురువారం ఉదయం, సాయంత్రం వేళలో పెద్దంపేట, పందిల్ల, ఆరెపల్లె, మల్లయ్యపల్లె గ్రామాల్లో పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు మండల అధ్యక్షుడు గొడుగు రాజ్ కుమార్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరుకావాలని కోరారు.



ప్రచారం చేస్తున్న నాయకులు

## కొప్పులకు మద్దతుగా ప్రచారం

ధర్మారం,నవంబర్15: మండల కేంద్రంలో బుధవారం ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దుతగా పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. ఎస్సీ కాలనీ, ప్రెస్ కాలనీల్లో వారు ఇంటింటికీ వెళ్లి ఎన్నికల మ్యానిఫెస్టో పత్రాలను వారు ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పూస్కూరు పద్మజ,వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, ఎంపీటీసీ-1 తుమ్మల రాంబాబు,ఉప సర్పంచ్ ఆవుల లత, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యుడు పూస్కూరు రామారావు, క్లస్టర్ సభ్యుడు దేవి రాజలింగయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు బాస తిరుపతి రావు, ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ బోర్డు సభ్యుడు జైన రాజమౌళి,బీఆర్ఎస్‌వి నాయకులు దేవి వంశీక్రిష్ణ, ఎండి అజాం బాబా, పార్టీ యూత్ నాయకులు దేవి అజయ్, దేవి రాజేందర్,నార ప్రేమ్ సాగర్,బొల్లి శశిధర్,గంధం తిరుపతి, ఎండి అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ మృతి తీరని లోటు

ధర్మారం,నవంబర్15: నంది మేడారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత, ఆర్ఎంపీ బొడ్డు నారాయణకు మంత్రి కొప్పుల ఈశ్వర్ నివాళి అర్పించారు. ఇటీవల నారాయణ అనారోగ్యంతో మరణించాడు. కాగా నారాయణ పెద్ద కర్మ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి ఈశ్వర్ నారాయణ ఫొటోపై పూలు చల్లి నివాళులర్పించారు. పార్టీలో మంచి ప్రజాదరణ కల్గి ఉన్న నేతను కోల్పోయామని, ఆయన మృతి తీరని లోటని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నారాయణ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు.మంత్రి వెంట హాజరైన బీఆర్ఎస్ నాయకులు నారాయణకు నివాళి అర్పించారు.